::: "శ్రీమద్రామాయణం – బా ల కా ం డ – సకలసంపత్ప్రదం" :::

::: శ్రీ అన్నమాచార్యుల ఆధ్యాత్మిక సంకీర్తన – 24.11.2021 :::

::: గానం : ప్రొఫెసర్ ద్వారం లక్ష్మి, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం :::

01. పల్లవి : ఆదిమూర్తి ఈతఁడు ప్రహ్లాద వరదుఁడు ।
యేదెసఁ జూచినాఁ తానె ఈతఁడిదె దేవుఁడు ॥ ॥ ఆదిమూర్తి ॥

02. చరణం : నవ్వుల మోము తోడ నరసింహ రూపు తోడ ।
జవ్వని తొడ మీఁదట సరస మాడ ।
పువ్వుల దండలు ఇరు భుజాలపై వేసుకొని ।
వువ్విళ్ళూరఁ గొలువై పొదలీ నీ దేవుఁడు ॥ ॥ ఆదిమూర్తి ॥

03. చరణం : సంకుఁ చక్రములతోడ జమళి కోరల తోడ ।
అంకెలఁ కటి అభయ హస్తా లెత్తి ।
కంకణాల హారాలతో ఘన కిరీటము వెట్టి ।
పొంకమైన ప్రతాపానఁ పొదలీ నీ దేవుఁడు ॥ ॥ ఆదిమూర్తి ॥

04. చరణం : నానా దేవతల తోడ నారదాదుల తోడ ।
గానములు వినుకొంటా గద్దెపై నుండి ।
ఆనుక శ్రీ వేంకటాద్రి అహోబలము నందు ।
తానకమై వరాలిచ్చీ దాసులకు దేవుఁడు ॥ ॥ ఆదిమూర్తి ॥

- - -